'ఓపెన్ స్కూల్' ఫీజు పొడిగింపు

జగిత్యాల రూరల్, మార్చి16: ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్ష ఫీజు గడువు పొడిగించినట్లు ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ అనుమల శ్యామ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో ఇప్పటికే అడ్మిషన్ పొంది, పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించని వారు ఈనెల 18 నుంచి 21 వరకు చెల్లించాలని సూచించారు.

జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం

జగిత్యాల రూరల్, మార్చి16: జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల మైక్రో బయోలాజీ విభాగం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వ్యాక్సినేషన్ ప్రాముఖ్యాన్ని వివరించే ఫ్లకార్డులు పట్టుకుని అవగాహన కల్పించారు. ర్యాలీలో విభాగధిపతి చెపల్లి స్వప్న, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ రాజీనామా చేయాలి

సారంగాపూర్, మార్చి 16: బీర్‌పూర్ జడ్పీటీసీ పాత పద్మ ఆ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ కార్యకర్తలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ప్రచార కమిటీ ఉమ్మడి మండలాధ్యక్షుడు గుడిసె జితేందర్‌యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కష్టకాలంలో కాంగ్రెస్ కార్యకర్తలందరం కలిసి బీర్‌పూర్ జడ్పీటీసీగా పద్మను గెలిపించుకున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని ఎలాంటి అభివృద్ధి చేయని నిజామాబాద్ ఎంపీ అరవింద్ వద్దకు వెళ్లి బీజేపీలో చేరడం సరైంది కాదన్నారు. పార్టీ మారే ముందు కనీసం ఎవరికీ కూడా సమాచారం ఇవ్వలేదని వాపోయారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

కొడిమ్యాల, మార్చి 16: కరీంనగర్‌కు చెందిన వివేకానంద డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఎంపీడీవో స్వరూప శనివారం ప్రారంభించారు. ఈ శిబిరాన్ని ఏడు రోజుల పాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపికృష్ణ, ఎంపీటీసీ మహేశ్, మాజీ ఉప సర్పంచ్ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శించిన జడ్పీ చైర్‌పర్సన్

కథలాపూర్, మార్చి 16: అంబారిపేటకు చెందిన మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్‌ను జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ భార్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఆయనను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

రాయికల్: ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కోరుట్లలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

వెల్లువెత్తిన నిరసనలు

- ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు
- మోదీ, కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం
- నల్లబ్యాడ్జీలతో నిరసన, రాస్తారోకో
- పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ప్రజాప్రతినిధులు

ధర్మపురి, మార్చి 16: ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారులపై రాస్తారోకో చేశారు. కేంద్ర ప్రభుత్వ, ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణకు మార్చి 15 చీకటి రోజు అని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్మపురిలోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ... లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర పన్నాయన్నారు. బడే భాయ్ మోదీ, చోటా భాయ్ రేవంత్‌రెడ్డి కలిసి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నిరసనలో డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మ, వైస్ చైర్మన్ రామన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్‌కుమార్, కౌన్సిలర్లు విజయలక్ష్మి-లక్ష్మణ్, కార్తీక్, అశోక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శేఖర్, మహేశ్, నాయకులు ఉన్నారు.

కొడిమ్యాల, మార్చి 16: ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయడం అన్యాయమని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. కవిత అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను అడ్డు పెట్టుకొని ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బలహీన పర్చడానికే కవితను అరెస్టు చేసినట్లు తెలిపారు. వెంటనే కవితను విడుదల చేయకపోతే నిరసనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో ఎంపీపీ స్వర్ణలత, సింగిల్ విండో చైర్మెన్లు రాజన్నింగరావు, రాజేందర్, ఎంపీటీసీలు లక్ష్మణ్, సింధు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, మాజీ సర్పంచులు కృష్ణారావు, తిరుపతి, మహిపాల్, నాయకులు ఉన్నారు.

కోరుట్ల, మార్చి 16: కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ కోరుట్లలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. పట్టణంలోని కల్లూరు రోడ్డు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కొత్త బస్టాండు వరకు ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ చౌక్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రధాని మోదీ డౌన్ డౌన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, జడ్పీటీసీ దారి శెట్టి లావణ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు వెంకట్రావు, రాజేశ్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోరుట్ల: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మహిళా ప్రజా ప్రతినిధులు

మల్యాల, మార్చి 16: మల్యాల మండల బీఆర్ఎస్ శాఖ నేతృత్వంలో నిరసన చేపట్టారు. కేంద్రప్రభుత్వ విధానాలకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, సుదర్శన్, తిరుపతి, వేణురావు, రాజేశ్వర్‌రెడ్డి, బుచ్చయ్య, పోతురాజు శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, రవి, చందు పాల్గొన్నారు.

మారుతీనగర్,మార్చి 16: మెట్‌పల్లిలోని పాతబస్టాండ్‌లో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించారు. మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మోదీ డౌన్, డౌన్... ఈడీ డౌన్ డౌన్ అంటూ నినదించారు.

రాయికల్, మార్చి 16: రాయికల్‌లోని గాంధీ చౌక్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నల్ల జెండాలు చేపట్టి నిరసన తెలిపారు. అనంతరం ధర్నా చేశారు. నిరసనలో పార్టీ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జడ్పీటీసీ అశ్విని జాదవ్, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్‌పర్సన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్ శ్రీధర్, మహేందర్, ఎంపీటీసీ నాగరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఉదయశ్రీ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మల్యాల: నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఇబ్రహీంపట్నం, మార్చి 16: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లాల దశరథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షురాలు నేమూరి లత, నాయకులు జగన్‌రావు, నేమూరి సత్యనారాయణ, చిన్నారెడ్డి, గోపి, జీవన్, మోహన్, తుక్కారాం, సురేశ్‌రెడ్డి, రాజేందర్, విపుల్ పాల్గొన్నారు.

కథలాపూర్, మార్చి 16: కథలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు దుకాణాలను బంద్ చేయించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు నాగేశ్వర్‌రావు, గంగాధర్, శంకర్, తిరుజానీ, లింబాద్రి, కిరణ్‌రావు, దేవేందర్‌రెడ్డి, జలేందర్, రఫి, ప్రతాప్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, నల్ల గంగాధర్, రాజేశ్, ముజీబ్, సంతోష్‌రెడ్డి, గంగారెడ్డి, నర్సయ్య, శేఖర్, భూమయ్య పాల్గొన్నారు.

కథలాపూర్‌లో బంద్ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కోరుట్లలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కోరుట్లలో ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పసుపు @ 15,151

మెట్‌పల్లి, మార్చి 16: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు క్రయ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అయితే ధరలు మాత్రం పెరుగుతూ, తగ్గుతుండడంతో రైతులు ఆందోళనకు లోనవుతున్నారు. మూడు రోజుల క్రితం క్వింటాల్ పసుపు కాడికి గరిష్ఠంగా ధర రూ.17,505కు వెళ్లగా శనివారం గరిష్ఠ ధర కేవలం రూ.15,151 వద్దే ఆగిపోయింది. పసుపు కాడికి గరిష్ఠంగా రూ. 15,151, కనిష్ఠంగా రూ.4,166, పసుపు గోళకు గరిష్ఠంగా రూ.14,001, కనిష్ఠంగా రూ.4,016, పసుపు చూరకు గరిష్ఠంగా రూ.12,111, కనిష్ఠంగా రూ. 4 వేలు ధర పలికింది.

కేసుల పరిష్కారానికే లోక్ అదాలత్

మెట్‌పల్లి, మార్చి 16: కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి మున్సిఫ్ కోర్టు మేజిస్ట్రేట్ అరుణ్ కుమార్ సూచించారు. శనివారం కోర్టు హాల్‌లో లోక్ అదాలత్ నిర్వహించారు. 370 క్రిమినల్ కేసులు, బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించి 15 కేసులు, బ్యాంక్‌కు సంబంధించి రెండు, ఒక సివిల్ కేసును కక్షిదారులు రాజీమార్గంలో పరిష్కరించుకున్నారన్నారు.అదే విధంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి పలు చట్టాలకు సంబంధించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఒజ్జెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాజరాజేశ్వర కల్యాణం

మెట్‌పల్లి రూరల్/మేడిపల్లి, మార్చి 16: ఆత్మనగర్‌లో రాజరాజేశ్వర స్వామి జాతరను శనివారం ఘనంగా జరిగింది. ఆలయ పంచమ వార్షికోత్సవంలో భాగంగా అర్చన, అభిషేకం నిర్వహించారు. అనంతరం పార్వతీపరమేశ్వరుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కాగా చింతలపేటలో నూతనంగా నిర్మించిన మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం మల్లికార్జునస్వామి, మేడాలమ్మ, కేతాలమ్మ విగ్రహాలను ప్రతిష్ఠించారు. మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం యంత్ర ప్రతిష్ఠాపన, బలిహరణం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం స్వామి వారి కల్యాణాన్ని జరిపారు. భీమారం మండలం దేశాయిపేటలో శనివారం రేణుకాఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

యావర్ రోడ్డును వంద ఫీట్లకు విస్తరిస్తాం

జగిత్యాల అర్బన్, మార్చి 16: పట్టణంలోని యావర్ రోడ్డును ఆరు నెలల్లో వంద ఫీట్లకు విస్తరిస్తామని, సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి రూ. 100 కోట్లయినా కేటాయింపచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్‌లోని వివిధ విభాగాల అధికారులతో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పాలక మండలి, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశం లో మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు, చైర్‌పర్సన్ జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

రక్తహీనత లేని సమాజం కోసం కృషి

సారంగాపూర్, మార్చి16: రక్తహీనత లేని సమాజం కోసం అందరం కృషి చేద్దామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లత పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం పోషకాహార ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

రాయికల్, మార్చి 16: ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై ఎన్డీఆర్ఎఫ్ అధికారులు శనివారం పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రమాదాల నుంచి తమకు తాము ఎలా రక్షించుకోవాలి, ప్రమాదాలకు గురైన వారికి ఏ విధంగా చికిత్స అందించాలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, తహసీల్దార్ ఖయ్యూం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

గొల్లపల్లి, మార్చి 16: ప్రజల ఏకైక వజ్రాయుధం ఓటు అని, దాన్ని ఉపయోగించుకుని ఓటర్లు మంచి పాలకులను ఎన్నుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ సూచించారు. శనివారం గొల్లపల్లిలో మోడల్ విద్యార్థులు మానవ హారంగా ఏర్పడ్డారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఓటు విలువను తెలుపుతూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఎన్నికలు, ఓటింగ్‌పై అవగాహన కల్పించడానికి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నగేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

పెగడపల్లి/కోరుట్ల రూరల్/కొడిమ్యాల, మార్చి 16: పెగడపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్, సీడ్స్ షాపులు, స్థానిక సహకార సంఘాన్ని ధర్మపురి ఏడీఏ రాంచందర్ శనివారం తనిఖీ చేశారు. షాపుల్లోని నిలువలు, రికార్డులు, ఈ పాస్ మిషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించాలన్నారు. కార్యక్రమంలో విండో సీఈవో తడ్కమడ్ల గోపాల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు. కాగా కోరుట్ల రూరల్ మండలంలోని ధర్మారం, మాదాపూర్, నాగులపేటలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి నాగమణి తనిఖీ చేశారు. ఎరువుల దుకాణం యజమానులు స్టాక్ బోర్డును ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కొడిమ్యాల మండలంలోని ఆయా గ్రామాల ఫర్టిలైజర్ షాపుల్లో మండల వ్యవసాయాధికారి జ్యోతి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అంతకు ముందు కొడిమ్యాలలోని వరి పంటను పరిశీలించి, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవో గ్రీష్మ, అంకం రాజేశం, తదితరులు ఉన్నారు.

కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

రాయికల్, మార్చి 16: నాగారాం హన్‌మాన్ ఆలయ కమిటీ పాలకవర్గం శనివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఆలయ చైర్మన్ దాసరి గంగాధారి, సభ్యులు కల్లెడ రాజు, రాయిళ్ల ప్రభాకర్, నారంశెట్టి మనోజ్, ఓజెల్లా రాజారెడ్డి, నోముల జ్యోతి, సందెలు గణేష్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆలయ మాజీ చెర్మన్ సత్యనారాయణను నూతన కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు భరత్‌శర్మ, సతీశ్‌శర్మ, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు రమేశ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

విప్ ఆది శ్రీనివాస్‌కు సన్మానం

మేడిపల్లి, మార్చి 16: మేడిపల్లి మాజీ జడ్పీటీసీ కుందారపు జలంధర్ తన నివాసంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్‌ను శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. మేడిపల్లి, భీమారం మండలాల్లోని సమస్యలు, అభివృద్ధి తదితర అంశాల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు రాజు, ప్రసాద్, కాంగ్రెస్ భీమారం మండలాధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, నాయకులు కుందారపు రవీందర్, కుందారపు రాజేందర్, బద్దం రాజేందర్‌రెడ్డి, మార్గం నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో ముగిసిన పవిత్రోత్సవాలు

మల్యాల, మార్చి 16: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు శనివారంతో ముగిశాయి. అంజన్న ఆలయంలోని యాగశాలలో హోమం, పూర్ణహుతి నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ మారుతిస్వామి, ఏఈవో వైరాగ్యం అంజయ్య, స్థానాచార్యులు కపీంధర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, వకుళాభరణం రఘు, జితేంద్రప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.31,29,424

ధర్మపురి, మార్చి 16: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి హుండీని శనివారం లెక్కించగా రూ.31లక్షల 29వేల 424 ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. జనవరి 11నుంచి ఈనెల 16 వరకు మొత్తం 64 రోజులకు సంబంధించి హుండీలను లెక్కించారు. ఆదాయం రూ.31,29,242 తో పాటు 15 గ్రాముల మిశ్రమ బంగారం, 4.1 కిలోల మిశ్రమ వెండి, 50 విదేశీ నోట్లు సమకూరినట్లు వివరించారు. లెక్కింపులో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రవికిషన్, రెనోవేషన్ కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు తదితరులు ఉన్నారు.

ఎల్ వోసీ అందజేత

కోరుట్ల రూరల్, మార్చి 16: యూసుఫ్‌నగర్‌కు చెందిన కరిపె యోగేశ్ కుటుంబానికి రూ.1.20లక్షల ఎల్‌వోసీని ఎంపీటీసీ గుగ్గిల్ల ప్రియాంక శనివారం అందజేశారు. కరిపె యోగేశ్ అనారోగ్యంతో నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మంజూరు చేయించిన ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి అందజేయగా వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎండుతున్న పొలాలు

- ట్యాంకర్ ద్వారా నీరందిస్తున్న రైతులు
- పంటలను కాపాడుకునేందుకు భగీరథ యత్నం

ఎండుతున్న పొలానికి ట్యాంకర్ ద్వారా అందిస్తున్న నీరు

కొడిమ్యాల, మార్చి 16: చేతికందే దశలో సాగునీరందక ఎండిపోతున్న పంటపొలాలను కాపాడుకొనేందుకు అన్నదాతలు భగీరథయత్నాలు చేస్తున్నారు. ట్యాంకర్ ద్వారా పొలాలకు నీరందిస్తూ కాపాడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మైసమ్మ చెరువు, పోతారం రిజర్వాయర్లకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎల్లంపల్లి నుంచి జలాలు వచ్చేవి. దీంతో రైతులు సంబురంగా సాగు చేసేవారు. అయితే ఈ ఏడాది నీళ్లు విడుదల చేయకపోవడంతో రైతులు అరిగోస పడుతున్నారు. మండలంలోని సంద్రలప్పల్లికి చెందిన రాధారపు శ్రీనివాసరావు ఆరెకరాల్లో వరి సాగు చేశాడు. ఎండలకు బావిలో నీళ్లు లేకపోవడంతో దాదాపు ఎకరం పొలం ఎండిపోతున్నది. దీంతో చేసేదేమీ లేక శ్రీనివాస్ ట్యాంకర్ ద్వారా నీళ్లు తెచ్చి పొలాన్ని పారిస్తున్నాడు. చివరి ప్రయత్నంగా ట్యాంకర్ ద్వారా నీళ్లు తీసుకువస్తున్నానని రైతు శ్రీనివాసరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళలకు గాయాలు

మారుతీనగర్, మార్చి 16: మెట్‌పల్లి అనుబంధ గ్రామమైన ఆరపేట బస్టాప్ సమీపం వద్ద శనివారం రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని బాదినేని భూమక్క, నల్ల లక్ష్మి, శనిగారపు తుక్కవ్వ ముగ్గురు గాయపడ్డారు. దీంతో స్థానికులు పోలీసులకు, 108కి సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా ఇద్దరి మహిళల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించారు.

విద్యార్థులకు కార్పొరేట్ ఉద్యోగాలు

జగిత్యాల, మార్చి 16: తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల కోసం కరీంనగర్‌లో ప్రముఖ కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపుగా 320 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ప్రతిభ కనబరిచి తుమ్మనపల్లి అనూష, చెట్టె రేవతి, ఎన్.సాహితీ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అదేవిధంగా ప్రముఖ ఫార్మా కంపెనీ హెటిరో ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థి రాకేశ్ ఉద్యోగాన్ని సాధించాడు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ అభినందించారు.

బాధితుడికి సుంకె పరామర్శ

మల్యాల, మార్చి 16: తక్కళ్లపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఉత్తెం గంగాధర్ అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కాగా, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం గంగాధర్‌ను పరామర్శించారు.